

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం 07, ఏప్రిల్ 2026




# అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, అక్షిత బ్యూరో:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మిగతా.. 2లో





# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- చించోడు పిహెచ్సీ ఆకస్మిక సందర్శన
- ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పిహెచ్‌సీలోని వసతులపై ఆరా

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన వసతులు ఏమి కావాలో లెటర్ రూపకంగా ఇస్తే వాటిని పరిశీలించి వెంటనే పనులు చేయిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. సోమవారం మధ్యాహ్నశీ షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.

మిగతా.. 2లో



# భరోసాతో భద్రత

- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి
- భరోసా సెంటర్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డి. జి.పి మహేష్ భగవత్

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:**

భరోసాతో భద్రత లభిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

భువనగిరి పట్టణంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ లతో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,

మిగతా.. 2లో




# సన్నబియ్యం సహపంక్తి భోజనం

- సామాన్యుడితో కలిసి సన్న బియ్యం ముద్ద పంచుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్
- మిర్యాలగూడలో వెల్లివిరిసిన ఆత్మీయత
- రూ.2.55కోట్ల విలువ గల చెక్కులు పంపిణీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినూత్నంగా సన్నబియ్యం వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. సన్నబియ్యం పథకం



ద్వారా పేద ప్రజలకు అందుతున్న మేలును చాటిచెప్పేలా ఎమ్మెల్యే బిఎల్ఆర్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు.

అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య లబ్ధిదారుల, ప్రజాప్రతినిధుల, పార్టీ

మిగతా.. 2లో

# పంచాయతీ నిధులు పక్కదారి

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. గత సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత రాష్ట్రంలో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. ఆ సమయంలో పంచాయతీ కార్యదర్శులు వివిధ పనులకు సొంత డబ్బు ఖర్చు చేసినట్లు సమాచారం. అందుకుగాను పదిహేనో ఆర్థిక సంఘం నిధులు వచ్చిన తర్వాత కొందరు కార్యదర్శులు సదరు బిల్లులు తీసుకున్నారు. కానీ కొందరు ఇక్కడే అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వారు ఖర్చు చేసిన నిధుల కన్నా ఎక్కువగా డ్రా చేసి నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఎల్లూరు, కుడికిల్లలకు సంబంధించి దారి మళ్లినట్లు సామాజిక

మిగతా.. 2లో



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి..

అక్కడ ఉన్న డాక్టర్ ప్రవంతి తో మాట్లాడుతూ ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంత ఓ.పి వస్తున్నారని, ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి సేవలు అందిస్తున్నారని, ఎన్ని బెడ్లు ఉన్నాయని అడిగి తెలుసుకుని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇంకా ఏమైనా సేవలు అవసరము ఉన్నాయా అని కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవంతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ ల కొరత ఉందని, స్టాఫ్ నర్స్ లు కావాలని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెయిన్ గేటు దగ్గర వర్షం పడినప్పుడల్లా రోడ్డుపైన ఉన్న మట్టి మొత్తము ఆరోగ్య కేంద్రంలోకి కొట్టుకొని వస్తుందని ఎమ్మెల్యేకు తెలియజేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ బయట కట్టించిన మీటింగ్ హాలు కు కాంపౌండ్ వాల్ కావాలని ఎమ్మెల్యే కు డాక్టర్ ప్రవంతి తెలియజేశారు. మీ పిహెచ్సికి కావాల్సిన వసతులు ఏమి కావాలో లెటర్ రూపకంగా ఇస్తే వాటిని పరిశీలించి వెంటనే పనులు చేయిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ప్రవంతికి హామీ ఇచ్చారు. ఇందుకుగాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ , ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్ఎంలు మరియు ఆశలు, చించోడు సర్పంచ్ శ్రీనివాస్ , డిప్యూటీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, చెవులపల్లి సర్పంచ్ జంగయ్య , మరియు గిరిధర్, అంజయ్య, రవీందర్, ఉమామహేశ్వర్, గోపాల్ నాయక్, రాజు , సంతోష్, జంగయ్య, రంగయ్య సూర్యప్రసాద్, ఎంఢి గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# సన్నబియ్యం సహపంక్తి భోజనం

మొదటి పేజీ తరువాయి..

నాయకుల సరసన కూర్చుని సహపంక్తి భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది. ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, అందరూ ఒకటనే భావనను కార్యక్రమం చాటిచెప్పింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్.. ఆయనతో పాటు అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, స్థానిక మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలు,



వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, వన్, టూ టౌన్, రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, జె. సోమనర్సయ్య, పివిప్రసాద్, పట్టణ నాయకులు, మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల కృషిని, ప్రజల సహకారాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

భోజన విందు అనంతరం పేదల సంక్షేమం దిశగా మరో ముందడుగు వేశారు. సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల క్రింద మంజూరైన 2 కోట్ల 55 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర సిఎం ఆలోచనలకు అనుగుణంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

సన్నబియ్యం పథకం ద్వారా సామాన్యుడికి నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# భరోసాతో భద్రత

మొదటి పేజీ తరువాయి..

అడిషనల్ డీజీపీ (లా & ఆర్డర్) మహేష్ ఎం. భగవత్ భరోసా సెంటర్ను ప్రారంభించారు. అనంతరం డిజిపి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ...పోలీస్ శాఖకు ప్రస్తుతం సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో పోలీస్ అధికారులు ముందుండాలని సూచించారు.

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని




ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు పక్కదారి

మొదటిపేజీ తరువాయి..

మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. మూడో వ్యక్తి ఖాతాల్లోకి గ్రామంలోని పని చేసినా దానికి సంబంధించిన బిల్లు మొత్తం సామగ్రి కొనుగోలు చేసిన దుకాణం పేరిట సంబంధిత యజమానుల ఖాతాలో పంచాయతీ ఖాతా నుంచి విడుదల చేయాలి. కానీ ఇక్కడ అవేమీ పట్టించుకోకుండా కొందరు కార్యదర్శులు నిధులు దారి మళ్లించారు. కొందరు బంధువులు, స్నేహితులు, ఇతర వ్యక్తుల ఖాతాల్లోకి మళ్లించి నిధులు డ్రా చేశారు. ఇంకొందరు ఖర్చు చేసిన మొత్తానికంటే ఎక్కువగా డ్రా చేసినట్లు తెలుస్తోంది. మరికొందరు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన బిల్లులకు, డ్రా చేసిన వాటికి మధ్య తేడా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక గ్రామానికి సంబంధించిన నోట్బుల్ని మరో గ్రామానికి వాడుకొని బిల్లులు తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. అధికంగా తీసుకుని నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం ఎల్లూరు పంచాయతీలో ఫిబ్రవరి 17న వివిధ పనుల కోసం నిధులు డ్రా చేశారు. నిబంధనలు పాటించకుండా.. మూడో వ్యక్తి ఖాతాలకు పంపించి డ్రా చేసుకొన్నట్లు తెలుస్తోంది. ఆన్ లైన్లో అప్లోడ్ చేసిన బిల్లు అమౌంట్ ఒకటి, డ్రా చేసిన మొత్తం మరొకటి ఉంది.

ఉదాహరణకు.. 17న బిల్లు మొత్తం రూ. 13,791 ఉంటే, వడ్డేమోని శ్రీకాంత్ ఖాతాకు రూ.1,13,500 చెల్లించారు. మరొక బిల్లు రూ. 3400 ఉంటే రూ.1,68,800 జమయ్యాయి. మరో వ్యక్తి పేరిట రూ.46,000గా ఉండగా రూ.2,23,600 ఒక బిల్లు, రెండో బిల్లు రూ. 4800 ఉండగా అధికంగా రూ.89,500 కొమ్మ మౌని రమేష్ అకౌంట్ కు జమ అయ్యాయి.

## నియోజకవర్గంలో అధికార పార్టీ అక్రమాలపై

# నోముల భగత్ సంచలన ఆరోపణలు

**పేకాట, ఇసుక మాఫియాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన నోముల భగత్**

**నాగార్జునసాగర్– అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెచ్చు మీరుతున్న అసాంఘిక కార్యకలాపాలు, ఇసుక మాఫియా పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తీవ్ర స్థాయిలోఆరోపణలు చేశారు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యధా రాజా తథా ప్రజా అంటూ రాష్ట్రంలో మంత్రులు పోటీపడి దోచుకుంటుంటే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక దందా సాగుతుందని ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. పేకాట క్లబ్బులు యదేచ్ఛగా నడుస్తున్న అధికార యంత్రాంగం వీటిని అరికట్టడంలో విఫలమయ్యారని నోముల భగత్ ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతోనే ఈ జూద కేంద్రాలు నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు.పేకాట స్థావరాలే స్థానిక నాయకులకు ఆదాయ వనరుగా మారిందని, నియోజకవర్గంలో విచ్చలవిడిగా గంజాయి, పేకాట, బెట్టింగ్ నడుస్తున్న అధికారులు



చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అధికార పక్షం అండ లేకుండా ఇంత బహిరంగంగా అక్రమాలు జరగడం అసాధ్యమని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ దందాలను అరికట్టకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల తరఫున నిలబడి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారని నోముల భగత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమేష్ జి, 2వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని, 7వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ముక్తుద్, 9వ వార్డు ఇన్చార్జి బత్తుల శేఖర్ బాబు, 10వ వార్డు ఇన్చార్జి కోడ విజయ్, ఆదాసు విక్రం, అర్జున్ నాయక్, శివ, మహేష్ నాయక్, మన్సూర్, నజీర్, రవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరగా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా (286) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని , అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి..

గిన్నిగడ్డ, జనగామ ప్రాంతానికిచెందిన దైదా స్వప్న నేను చాలా నిరుపేద కుటుంబశీ, నా భర్త మరణించినారు, నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేయలేదిది.

గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ, లింగాల గణపురం మండలం, జనగామ జిల్లా గ్రామ రైతులు ఈ సీజన్లో కూడా పిఏసిఎస్ కల్లెం ద్వారానే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించగా, ఆ గ్రామంలో పిఏసిఎస్ కల్లెం వారి ద్వారా అనుమతినిచ్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించగలరని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు. ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను. కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ , ఆర్డీఓ (స్టేషన్ఘన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కిళ్ళలో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం ఇస్కిళ్ళ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రామశాఖ ఆధ్వర్యంలో బీజేపీ గద్దె వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జెండాను



ఆవిష్కరించి, పార్టీ సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు.దేశ అభివృద్ధిలో బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పాత్రను నాయకులు కొనియాడుతూ... ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో, భారతీయ జనతా పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాలుగవ వార్డు మెంబెర్ పిండి మల్లేష్,మండల కార్యదర్శి బందెల సంజీవ, ఐదవ వార్డు మెంబెర్ సురకంటి అశోక్ రెడ్డి, రాపర్తి గణేష్, సత్యనారాయణ, ఉపేంద్ర చారి, పరుశురాం, లాల్ కృష్ణ, రాజు రెడ్డి, నవీన్, రవి, గిరి, విజయ్, నరేందర్ రెడ్డి, సిద్దార్థ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీ తనిఖీలో భాగంగా ఈవీఎం గోదాం తనిఖీ

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరిశీలించారు.

గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్



సవివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ వ్యవస్థ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా, గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటంలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు

# హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకో

## - మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** హరీష్‌రావు కాంగ్రెస్ మంత్రుల పైన తప్పుడు ఆరోపణలు మానుకో వాలని డిమాండ్ చేశారు. నంగునూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం పోయిన భాద ఇంకా హరీష్ రావు మర్చిపోలేక బాధతో హరీష్ రావు కాంగ్రెస్ మంత్రుల పైన తప్పుడు ఆరోపణలు మానుకో వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నల్లగొండ మంత్రుల పైన తప్పుడు కూతలు నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచివికవన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనీ బలమైన మంత్రులు, తుమ్మల నాగేశ్వర్ రావు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పైన తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మండిపడ్డారు.

తుమ్మల నాగేశ్వర్ రావు సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం నర్మెట గ్రామం లో ఫామాయిల్ ఫ్యాక్టరిని యుద్ధ ప్రపతిపదికన పూర్తి చేసిన రైతులకు దేవుడు అయ్యాడని జిర్ణించుకోలేక ప్రారంభం రోజులు తన అనుచరులతో గొడవకు దిగి తన కురుసు బుద్ది చూపించారనీ

శ్రీనివాస్ రెడ్డి కుమారుడి పైన హరీష్ భూముల సంబందించిన విషయం న్యాయస్థానం పరిధి లో ఉందని తెలిసిన చిల్లర మల్లర రాజకీయలతో బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కి బలంగా ఉన్నా ఉమ్మడి నల్లగొండ,జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుల,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలకు మధ్య విభేదాలు సృష్టంచి లబ్ది పొందాలని దూరశ పడుతున్నాడని విమర్శించారు.

# ప్రాథమిక పాఠశాలలో ఎస్ఐవి స్కిల్స్ ఇన్ విలేజ్ ప్రోగ్రాం

**నంగనూర్, అక్షిత ప్రతినిధి:** నర్మెట ప్రాథమిక పాఠశాలలో దేశ్ పాండే సంస్థ ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఎస్ ఐ వి స్కిల్స్ ఇన్ విలేజ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనిష్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఐదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల ప్రతిభను వారు ప్రదర్శించినటువంటి ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఆంగ్ల భాష పై మక్కువ పెంచేలా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలియజేశారు. సామాజిక సేవలో భాగంగా దేశ్ పాండే సంస్థ చేస్తున్నటువంటి గొప్ప విషయానికి ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేసారు.

గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు ఆంగ్లభాషలో వెనుకబడి ఉండడం గుర్తించిన దేశ్ పాండే సంస్థ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐవి ఉపాధ్యా



యురాలు మాంకాల సంధ్య సమన్వయకర్తలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, హర్షద్, సునీత, కవితలు లు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం...

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై

దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూ రాలన్న అంత్యో దయ స్ఫూర్తితో సబ్ కా సాద్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ నినా దమే విధానంగా అటల్ జి అద్వానీ




జి గార్లు తదితర అగ్రనేతల మార్గదర్శనంతో భారతప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను దిగంతాలకు వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన బిజెపి కార్యకర్తలకు, అభిమానులు, మద్దతుదారుకు

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడూరి ప్రభాకర్ రావు కట్కూరి బిక్షపతి కొమ్ము యాదయ్య కూనూరు సుధాకర్ ఏలూరు రవి యాదసు లక్ష్మణ్ గుండాల అంజయ్య యాదాసు లక్ష్మణ్ కొడారి వెంకటేష్ యాదవ్ గుంటోజు కృష్ణమాచారి అక్కినపల్లి సైదులు నడిగోటి సైదులు మందడి శ్రీధర్ రెడ్డి శుభకోటి శశి కృష్ణమాచారి కర్నాటి నరేష్ వడ్డేపల్లి అంబదాస్ దావునూరి గురిగి బీరప్ప మోటే బీరప్ప గొరిగే బాలకృష్ణ అజయ్ కానుకుర్తి అంజయ్య వడ్డేపల్లి అంబదాస్ ఏరువా సాయి కట్కూరి అరవింద్ కన్నెగంటి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట పాత నియోజకవర్గన్ని పునర్విభజన చేయాలి

## - రాపోలు నరసింహ

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** అసెంబ్లీ నియోజక వర్గాల పెంపు, పునర్విభజనలో భాగంగా రామన్న పేటను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించా లని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా డిమాండ్ చేశారు.



ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ రామన్నపేటకు మళ్లీ ఆ హోదా కల్పించాలని కోరారు.

రామన్నపేటలో ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు, డివిజన్ స్థాయి కార్యాలయాలు వంటి మౌలిక వసతులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో కూడా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న నేపథ్యం దృష్ట్యా, ప్రస్తుత పునర్విభజనలో దీనికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

రామన్నపేటను అసెంబ్లీ కేంద్రంగా ప్రకటించే వరకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్, చేనేత నాయకుడు గోసిక చక్రపాణి, బి.సెల్ మండల అధ్యక్షుడు పున్న వెంకటేశం, గజం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY







# ప్రతి ఒక్కరు ఆరోగ్య లక్షణాలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండా లంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేపట్టిన-2k రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్ తో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలన్నారు. జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి రోజు, నడక, వ్యాయం, చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే మదు మేహం,రక్త పోటు, క్యాన్సర్, లాంటి వ్యాదులకు దూరంగా వుండవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 నుండి 11వరకు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలి కుమ్రం భీం చౌక్ మీదుగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌక్ వరకు సాగింది.

ఈ కార్యక్రమములో అధికారులు, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలికలకు భద్రతపైన అవగాహనకు కాగజ్ నగర్‌లో షీ టీం కార్యక్రమం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ , ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో షీ టీం ఆధ్వర్యంలో బాలికలు,






మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ, విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 112 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని, ఎలాంటి వేధింపులు ఎదురైన వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సమస్యలకు గురైతే కాగజ్‌నగర్ షీ టీం నంబర్ 8712670565 కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీవాణి తో పాటు ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు బి.రమాదేవి, శ్రీనివాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణే పోలీసు శాఖకు తొలి ప్రాధాన్యత: ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**
జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మహిళలు, యువతులు ఎటువంటి హింసకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు కృషి కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థినులు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



మార్చి నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీం ద్వారా 71 హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి, 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 6 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వచ్చిన ఫిర్యాదులలో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఒక కేసులో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలని సూచించారు. హింసకు గురైన వారు నేరుగా పోలీసులను సంప్రదించలేని పరిస్థితుల్లో షీ టీంను సంప్రదించాలని తెలిపారు.

జిల్లాలో రెండు షీ టీంలు పని చేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్‌నగర్ డివిజన్ (8712670565) నంబర్లకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.



# కల్తీ లేని ఆహారం తీసుకుని ఆరోగ్య రక్షణకు శ్రద్ధ చూపాలి

**సమన్వయ శాఖలతో ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** సోమవారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' - 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా

వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు

(ఆహార భద్రతపై ప్రత్యేక దినం)పై నిర్వహించిన ర్యాలీలో పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జెండా ఊపి ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు, ఎన్ ఎస్ ఎస్ కొఆర్డినేటర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, ఇప్పట్లో సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, రక్షణ కోసం ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి కల్తీలేని సరైన ఆహారం తీసుకొని ఆరోగ్య సమాజ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్: ఎం. డెవిడ్**

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



మాట్లాడుతు ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ పట్టణంకు చెందిన బేతి సునంద, తనకు దివ్యాంగుల పించను మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం చోర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విజయ తన భర్త మరనించినందున వితంతువు పించను మంజూరి కొరకు ధరఖాస్తు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన కమిటే శంకర్ తనకు దివ్యాంగుల పించను మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్ తన వ్యవసాయ భూమిలో ఓపెన్ కాస్ట్‌లో ముంపునకు గురౌతున్నందున నష్ట పరిహారం చెల్లించాలని ధరఖాస్తు. తిర్యాని మండలంలోని గంభీరావు పేట గ్రామానికి చెందిన లింగం పెల్లి చిన్నమ్మ తన యొక్క పట్టా భూమిని నిషేదిత జాబిత నుండి తొలగించాలని ధరఖాస్తు. రెబ్బెన మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన మన్నేశీ పల్లి అరుణ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి కొరకు ధరఖాస్తు. కౌటాల మండలం గురూడు పేట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని ధరఖాస్తు. ఈ ప్రజావాణి లో అధికారులు, ధరఖాస్తు దారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని పిఎస్ కొత్తగుంటపల్లి పిఎస్ హౌసల్లికుంట పిఎస్ అంబటిపల్లి పాఠశాలను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది.ఎఫ్ ఆర్ ఎస్, అటెండెన్స్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించడం జరిగింది.

మధ్యాహ్నం భోజనం క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని మరియు ఒంటిపూట బడులను నిర్ణీత సమయం ప్రకారం నిర్వహించాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్లకు, డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య శిబిరం

### హెల్త్ క్యాంపులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ, అక్షిత ప్రతినిధి:**

ఉచిత హెల్త్‌క్యాంపులు ప్రతి ఒక్కరు,వినియోగించుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ 50 సంవత్సరాలు విజయ వంతంగా పూర్తి చేసుకొని, తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ రవాణా వాహన రంగంలో ఉన్న లారీ యాజమాన్యాలు, డ్రైవర్ల శ్రేయస్సు కోసం




ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. సోమవారం కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో నిర్వహించిన శ్రీ ‘ఆరంభం వెహికల్ లోన్స్ ఢిల్లీ నుండి దిండిగల్ కార్యక్రమంలో భాగంగా భారీ ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో లారీ డ్రైవర్లు, యాజమాన్యాలు హాజరై సేవలు పొందారు.

ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులు, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అందిస్తున్న వివిధ రుణ పథకాలు, బీమా సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డ్రైవర్లకు అవసరమైన సలహాలు అందిస్తూ, సంస్థ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్‌జా హలీ, జోనల్ బిజినెస్ హెడ్ మహిపాల్ రెడ్డి, స్టేట్ హెడ్ ప్రదీప్, రీజనల్ మేనేజర్ రామారావు, బ్రాంచ్ మేనేజర్లు శ్రీనివాస్, శ్రవణ్, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**
గ్రామాల్లో నెలకొన్నటువంటి సమస్యలన్నిటిని ప్రభుత్వం చేరువ తీసుకొని పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోడేరు మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ గడప గడపకు సిపిఐ అనే రాష్ట్రస్థాయి కార్యక్రమాలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందక పెంచెను ప్రభుత్వ ఇస్తావా అన్న సంక్షేమ పథకాలు ఇవేవీ అందాకా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని వాటిని ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పరిష్క రించకపోతే అవి ఎలా పరిష్కారం అవుతాయని ఆయన ప్రశ్నించారు త్వరలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ సమస్యల నీటిపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

కోడేరు మండలంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ప్రజా సమస్యలు తీష్ట ఏసి ఉన్నాయని వాటిని ప్రభుత్వాలు ఏ వచ్చిన పరిష్కరించే చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు 100 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ ఈ మండల ప్రాంతంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమం చేపడుతున్నామని ఆయన వివరించారు




గ్రామాల్లో ప్రస్తుత వేసవికాలంలో మంచినీటి ఇతర వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి సాధించాలని ఆయన కోరారు .ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా గడిచిన వారం రోజుల నుండి సిపిఐ విస్తరంగా జిల్లా అంతా తిరుగుతుందని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు కోడేరు మండల కేంద్రంలో కూడా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు 100 సంవత్సరాల సిపిఐ ఈతరం యువతి యువకుల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఫయాజ్ వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరమ్మ సిపిఐ కోడేరు మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు మండల నాయకులు ఎండీ యూసుఫ్ ఎండి జావిద్ బాలస్వామి శివమ్మ తప్పెట లెనిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


### - గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీలత రమేష్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:**
నియోజకవర్గంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తోడేళ్ళగడ్డ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు జబ్బు పెద్దయ్య, పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భవించిన సందర్భంగా, బిజెపి పార్టీ 2 పార్లమెంటు స్థానాల నుండి ఇప్పుడు 303 స్థానాలకు ఎదిగి ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది .అదేవిధంగా 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నదని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీలత రమేష్. ఉప సర్పంచ్ కాళ్ళ మల్లేష్. సీనియర్ నాయకులు తిర్పతి .సోషల్ మీడియా కన్వీనర్ జబ్బు లక్ష్మణ్ యాదవ్ .పలు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం మంద సుమిత్ర రాములు ఇంద్రమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంద సుమిత్ర దంపతులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు సమర్పించారు అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే ని స్థానిక నాయకులను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లోకాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎమ్మెల్యే తెలియ జేశారు అనంతరం వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం టూరిజం శాఖ నుండి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని చేయించిన ప్రొసీడింగ్ ఆలయ ధర్మకర్త జి.శ్రీనివాస్ మూర్తికి గ్రామస్తులు నాయకుల సమక్షంలో అందించడం జరిగింది అనంతరం వెల్జాల్ మాదయపల్లి, చౌదర్‌పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు





ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందించడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా ముదిరాజ్, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వినీల సంజీవ్ యాదవ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చర్ల వెంకట్ రెడ్డి అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు ఏ అంజయ్య గౌడ్ ఎం అంబాజీ ,పి రమేష్ యాదవ్ బి నర్సింలు అజీజ్ రేణు రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్, మెరిగె గోపాల్, ఏ శ్రీనివాస్ గౌడ్,జోగు రమేష్, సి ఆంజనేయులు టి భాస్కర్, ఏ,రాజేందర్ రెడ్డి, వి రాజు, నరసింహారెడ్డి, జూలపల్లి శ్రీను, సుభహాన్ నాగేష్, లింగం యాదవ్, పి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక







# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలి

### వేసవి కారణంగా అరటి పండు,మజ్జిగ పంపిణీ

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు.

ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు చెందినవి 58, జీడబ్ల్యూ ఎంసీకి చెందినవి 27, ఇతర శాఖలకు సంబంధించినవి 65 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.

రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో వినూత్నంగా, దరఖాస్తుదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

అదేవిధంగా, వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.

ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు సహాయార్థం, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకుని లిఖితపూర్వకంగా దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి ఆలస్యమవడంతో, దరఖాస్తుదారులకు అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. దీనిపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాఘవపురం గ్రామంలోని ఇండ్లను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలి

### బీఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

**బీబీనగర్/అక్షిత న్యూస్:** బీబీనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలోని సర్వే నెంబర్ 467 468 462 గృహాలను ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా నిషేధిత ఆస్తుల జాబితా ( ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ )లో చేర్చారని, వాటిని వెంటనే తొలగించాలని బిఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు.సోమవారం రాఘవపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జక్కి నగేష్ మాట్లాడుతూ రాఘవపురం గ్రామంలో47 నివాస గృహాలు 22 ఏ విక్రయాలు జరపకుండా నిషేధ జాబితాలో చేర్చారు . దాదాపు 70 సంవత్సరాల క్రితం స్థలాలను కొనుగోలు చేసి లక్షల రూపాయలు వెచ్చించి భవనాలను నిర్మించుకోవడం జరిగిందని అకస్మాత్తుగా అవన్నీ కూడా ప్రభుత్వ స్థలాలని వాటిని ఎవరు కూడా క్రయవిక్రయాలు జరపకుండా అవసరానికి ఏ ఒక్క బ్యాంకు కూడా లోన్స్ మంజూరు చేయకుండా నిషేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. తద్వారా ఆ ఇంటికి ఎలాంటి విలువ లేకుండా వారందరూ కూడా



నష్టపోయేటువంటి అవకాశం ఉందని, వెంటనే వాటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని. క్రయ విక్రయ హక్కులు కల్పించి పేద ప్రజలకు న్యాయం చేయాలని వారు అన్నారు లేనిపక్షంలో బాధితుల తరఫున టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అవసరమైతే త్వరలోనే బాధితులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి. బుయ్య పాండు గౌడ్, గుంటిమీది విజయ తదితరులు పాల్గొన్నారు

# స్వామి,జగన్నాథంలకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ఆవుల స్వామి, చల్లమల్ల జగన్నాథం లు అనారోగ్యంతో మృతిచెందగా, వారి మృతదేహాలకు బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల భగవంతం, వార్డు సభ్యుడు చినపాక రమేష్, బీఆర్ఎస్ నాయకులు ఆవుల నరేందర్, చిప్పలపల్లి రవీందర్, జెట్టి శివప్రసాద్, నోముల శంకర్, ఆవుల లక్ష్మీనారాయణ, జెట్టి యాదయ్య, చల్లమల్ల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి హుండి లెక్కింపు

### - ఎండోమెంట్ అధికారి వెంకటేశ్వరమ్మ

### - ఆలయ ఈవో.పురేందర్, గ్రామ సర్పంచ్ నరసింహులు

### -శ్రీకృష్ణ స్వామి అర్చకులు పాండు స్వామి

**గద్వాల, అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు నేడు హుశీడి లెక్కింపు దేవదాయ శాఖ ఎండో మెంట్ అధికారులు వెంకటే శ్వరమ్మ ఆలయ ఈవో పురేందర్ ఆధ్వ ర్యం లోహుండి ఆదాయం హుండి 4హుండీలమొత్తంఆదాయము7,10,978 /-రూపాయలు వచ్చిందని దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు,గ్రామ యు.గోపాల్ గ్రామ పెద్దలు మాజి సర్పంచ్, రామకృ ష్ణ,పి. రాజు,పోతుల రామన్న, నర్సిం హులు,కోతి కృష్ణయ్య, మహేష్, రామకృ ష్ణ,కృష్ణయ్య, లావన్న,భరత్,దేవాలయ మాజీ చైర్మన్ లవన్న లు పాల్గొ న్నారు.

# రవీంద్రభారతిలో దళితరత్న అవార్డుతో కోటపాటి రుక్మారావుకి ఘన సత్కారం

### -విద్యాభివృద్ధి సామాజిక సేవకు గుర్తింపు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి సమాజ సేవలో విశేష కృషి చేసి దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావుకి ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత హించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య సామాజిక చైతన్యం యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతో త్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సామాజిక అవగాహన కార్యక్రమాలు యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.







ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాస రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు సూపర్నెంట్స్ అలీముద్దీన్ బాలసానిరెడ్డి ఏఎస్సిడిఓ మోహన్ కళ్యాణ్ అల్లిబిల్లి మహేందర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం పలువురు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు. దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
మంగళవారం 07, ఏప్రిల్ 2026



# విజయ డైయిరీ ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలోని బండమీది పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ డైయిరీ ఉత్పత్తుల ఔట్‌లెట్ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ డైయిరీ ద్వారా ప్రజలకు నాణ్యమైన పాలు మరియు పాలు ఉత్పత్తులు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు సరైన ధర లభించేలా, వినియోగదారులకు శుద్ధమైన ఉత్పత్తులు అందించే లక్ష్యంతో డైయిరీ వ్యవస్థ పని చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి డైయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. అనంతరం విజయ డెయిరీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ డి డి సి ఎఫ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు యాదగిరి, కిషన్ నాయక్, పెద్ద గొల్ల నర్సింహులు, నాయకులు మైత్రి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్, సతీష్ కుమార్, మోయిజ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి డైయిరీ సభ్యులు, రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే గ్రామాల ఐక్యత

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### తంగెలపల్లిలో అంజయ్య యాదవ్ దాతృత్వం.. ధ్వజస్థంభ ప్రతిష్ఠలో సేవా హస్తం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కొందుర్గ్ మండలం తంగెలపల్లి గ్రామంలోని నందీశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్థంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవాలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సుఖసంతోషాలు కోసం ప్రార్థనలు చేశారు. ప్రజల క్షేమం, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించిన అంజయ్య యాదవ్, దేవాలయ కార్య క్రమాల నిర్వహణకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు కుమ్మరి బాలరాజు, రాజరామేశ్వర్ రెడ్డి, రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ శివరాజ్ యాదవ్, నాయకులు లింగం గౌడ్, రవీందర్ గౌడ్, బాలరాజు, విజయ్, యాదయ్య, శేఖర్ గౌడ్, యాదగిరి, రఘు, స్థానిక నాయకులు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు గౌడ్, దివిటి శ్రీను గారు , చెక్కల శ్రీశైలం, బుర్ర రవి గౌడ్, బాలరాజ్ గౌడ్, పులిందర్ రెడ్డి, ప్రవీణ్, ఉప్పరి సత్యం, శేఖర్, రవీందర్ రెడ్డి, నగేష్, పెరుమాల్ రెడ్డి, శంకర్, మాటూరి యదయ్య, వెంకటయ్య, చెన్నయ్య,మల్లేష్,బండి నరేష్, కృష్ణయ్య, యాదయ్య, యాదగిరి, దివిటి రామకృష్ణ , మాణయ్య తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







# ప్రజల్ల మధ్య ఉండే నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### కేశంపేటలో ఘనంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు, పండ్లు పంపిణీ చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట్ మండల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేసి కేశంపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన్ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడుగా పేరు సంపాదించుకున్నాడని అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడని,నవీన్ బిఆర్ఎస్ అభివృద్ధికి మరియు నాయకుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తాడని వారు అన్నారు. ఈ వేడుకలలో లింగంధన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, తూర్పుగడ్డ సర్పంచ్ తౌర్య నాయక్, భైరాఖాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్,ప్రభాకర్ రెడ్డి,రాములు, కృష్ణయ్య,పాపిరెడ్డి గూడ డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి,లెమామిడి డిప్యూటీ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,కొత్తపేట డిప్యూటీ సర్పంచ్ దర్శన్,ఇప్పల పల్లి సురమోని పద్మ సహదేవ్,మాజీ ఉపసర్పంచ్ దశరథం మాజీ ఎంపీటీసీలు యాదయ్య, రాంచందర్ నాయక్, బిఆర్ఎస్,నాయకులూ జగన్ రెడ్డి,రామ్ రెడ్డి, పల్లాటి కృష్ణయ్య, నాగరాజు నరేందర్.జి, అబ్బి శ్రీను, మ్యాదరి ప్రవీణ్,చిన్న నాయక్,సురమోని శంకర్,చాకలి హన్మయ్య,పల్లాటి శీనయ్య,తాండ్ర క్రిష్ణ రెడ్డి,గూడా శేఖరయ్య, అల్వాల రాజు, నాగుల్ కృష్ణ, అబ్బి రవి,మ్యాదారి కుమార్, గొల్ల ఆంజనేయులు యాదవ్, లెంకపోతుల మనిగౌడ్, అబ్బి వీరేష్, శ్రీకాంత్,జర్పుల సురేష్,బేరి నవీన్, బేరి యాదయ్య, గడ్డమీది శ్రీనివాస్, అబ్బి యాదయ్య,కొత్తపేట లక్సయ్య,కృష్ణకేశంపేట మురళి,తలసాని ప్రవీణ్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం గ్రామంలో వాటర్‌షెడ్ పనులతో అభివృద్ధికి ఊత

### వాటర్‌షెడ్ పనులు చేసిన కూలీలకు పేమెంట్స్ చెల్లింపు

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ పుట్ట సాయిలు

**భువనగిరి, అక్షిత ప్రతినిధి:** తూర్కపల్లి మండలం: తూర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో వాటర్‌షెడ్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు వాటర్‌షెడ్ పనులు చేసిన కూలీలకు పారితోషికాలు చెల్లించడంతో పాటులోను లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

వాటర్‌షెడ్‌లో భాగంగా జీవనోపాధి కార్యక్రమాలపై గ్రామసభ నిర్వహించబడింది. ఈ గ్రామసభలో మొత్తం 16 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.40,000 చొప్పున మొత్తం రూ.6,40,000 విలువైన చెక్కులు అందజేశారు. అదేవిధంగా వాటర్‌షెడ్ పనుల్లో పాల్గొన్న కూలీలకు వారి కూలి చెల్లింపులు అందించారు.

గ్రామస్తులు మాట్లాడుతూ వాటర్‌షెడ్ కార్యక్రమం వల్ల గ్రామంలో మంచి మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ తమ గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామాభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నారు. గ్రామంలో మార్కెట్ సదుపాయం కల్పించేందుకు గ్రామ పంచాయతీ భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. మార్కెట్ నిర్మాణం కోసం నాబార్డ్ నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని



ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసి, హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని మాంసం, చేపలు, కూరగాయల సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ కమిటీ అధ్యక్షులు దుబాల నర్సింహారెడ్డి, కార్యదర్శి భీమరి, ఉప సర్పంచ్ శ్రీశైలం కుమార్, సభ్యులు చంద్రకళ, నార్మద, ఓజెందర్, ఆనందం, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు వెంకట్, మారపాక మల్లేష్ తదితరులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### - కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, లక్ష్మి కిరణ్ రెవెన్యూ, ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 233 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# మహబూబ్ నగర్ పట్టణంలో తాగునీటి సంక్షోభానికి చెక్

**"నగర అభివృద్ధిలో కీలక ముందడుగు - 14 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన"**

**ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం**

**పలు డివిజన్లలో అధునాతన ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగర అభివృద్ధిలో కీలక మౌలిక సదుపాయమైన తాగునీటి రంగంలో మరో ముఖ్యమైన మైలురాయిని నమోదు చేస్తూ, ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నగరంలోని పలు డివిజన్లలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిధులతో అమలు చేయబడుతున్నాయని ఆయన చెప్పారు. నగరంలో మొత్తం 14 ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు నాలుగు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా మిగతా ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

నగర జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత తీవ్రంగా మారుతున్న పరిస్థితుల్లో, శాశ్వత మరియు సమర్థవంతమైన నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సాంకేతిక ప్రమాణాలతో, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన చెప్పారు.

"పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా ఒక ప్రాథమిక హక్కు. ఈ హక్కును ప్రతి కుటుంబానికి అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకే దీర్ఘకాలిక ప్రణాళికతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాన్ని ప్రారంభించాం. నగరంలోని ప్రతి ప్రాంతానికి సమానంగా, నాణ్యమైన తాగునీరు అందేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. అలాగే, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారానే నగర అభివృద్ధి సాధ్యమని, తాగునీటి సమస్య పరిష్కారం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.

### ప్రాజెక్టుల - ప్రాంతాల వారీగా

**12వ డివిజన్ - వీరన్నపేట (డబుల్ బెడ్రూం సమీపంలో)**

500 KL సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్
అంచనా వ్యయం: రూ.138.07 లక్షలు
ఈ ప్రాంతంలో నివసిస్తున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నిరంతర నీటి సరఫరా కల్పించడమే ప్రధాన లక్ష్యం

**35వ డివిజన్ - వీరన్నపేట**

1200 KL సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్
అంచనా వ్యయం: రూ.129.18 లక్షలు
వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్యాంక్ రూపుదిద్దుకుంది

**25వ డివిజన్ - భగీరథ కాలనీ**

1800 KL సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్
అంచనా వ్యయం: రూ.360.62 లక్షలు
ఈ కాలనీలో నీటి కొరత సమస్యను పూర్తిగా నివారించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడనుంది

**31వ డివిజన్ - హనుమాన్‌పుర**

2200 KL సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్
అంచనా వ్యయం: రూ.421.74 లక్షలు
నగరంలో అత్యధిక నీటి అవసరం ఉన్న ప్రాంతాల్లో ఒకటైన ఈ ప్రాంతానికి భారీ సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నారు.

సాంకేతిక మరియు అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తూ, ఈ ఓవర్ హెడ్ ట్యాంకులు ఆధునిక ఇంజినీరింగ్ ప్రమాణాలతో నిర్మించబడతాయని, నీటి నిల్వ, శుద్ధి మరియు సరఫరా వ్యవస్థలను సమన్వయ పరచే విధంగా ప్రణాళిక రూపొందించబడిందని, భవిష్యత్‌లో జనాభా పెరుగుదల, పట్టణ విస్తరణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ ట్యాంకుల సామర్థ్యాలను నిర్ణయించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు బింగి వెన్నెల రఘు, కిషన్ నాయక్, యాదగిరి, పెద్ద గొల్ల నర్సింహులు, తిరుమల వెంకటేష్, పాండు రంగారెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, లీడర్ రఘు, సతీష్ కుమార్, నరేష్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** నంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో చోటు చేసుకున్న రెండు విషాద ఘటనలు గ్రామాన్ని తీవ్రంగా కలచివేశాయి. ఇటీవల అనారోగ్యంతో బానోత్ హరి నాయక్ మరణించగా, అదే గ్రామానికి చెందిన బానోత్ గణేష్ కుమారుడు 9 నెలల శిశువు పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత దురదృష్టకరం. ఈ విషాద సంఘటనలను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేయగా, వెంటనే స్పందించిన ఆయన ఇరు కుటుంబాలకు చెరో 5,000 రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. ఇట్టి సహాయాన్ని గ్రామ



సర్పంచ్ బానోత్ సరోజన గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యం ప్రసాదించాలని, ధైర్యంగా నిలవాలని ఓదార్పు పలికారు.

కేవలం ఒక ఫోన్ కాల్‌తోనే స్పందించి ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలబడిన వంగ రాజేశ్వర్ రెడ్డి కి మానవత్వాన్ని గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు కొనియాడారు. ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయ పడ్డారు.

# గుండ్లపల్లి స్టేజ్ వద్ద బిజెపి జెండా గద్దేను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సిద్ధాంతమే బీజేపీ స్ట్రెంత్.. క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి.**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం రోజున బిజెపి జెండా గద్దేను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను కేంద్రమంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తోనే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని , క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలాంత బిజెపి పై ఎనలేని విశ్వాసంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు.,. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి , పుల్లెల పవన్ కుమార్ ,సొల్లు అజయ్ వర్మ ,ముత్యాల జగన్ రెడ్డి ,సోమరాజు రెడ్డి ,పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.

# బాసరలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శనం

**జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణకు శంకుస్థాపనకు ముందు ప్రత్యేక పూజలు**

**మనవడికి అక్షరాభ్యాసం నిర్వహణ**



**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం అందించారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం, ముఖ్యమంత్రి తన మనవడికి అక్షరాభ్యాసం చేయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

